TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 61 | 23 బుధవారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

'వందేమాతరం పాడకపోతే...'

సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు

- జాతీయ గీతంగా వందేమాతరం హోదాను ప్రశ్నించలేమని స్పష్టీకరణ
- గాయకుడు టీఎం కృష్ణ పిటిషన్‌పై విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు

వందేమాతరం గీతాన్ని ఆలపించలేదన్న కారణంతో వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మతపరాలతో ఎవరైనా ఈ గీతాన్ని పాడటానికి నిరాకరిస్తే, వారిపై ఎటువంటి శిక్షార్హమైన చర్యలు ఉండబోవని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది.



...మిగతా 2 లో...

భారీ డేటా చార్జీల నుంచి రిలీఫ్..

తక్కువ ధరలో ప్లాన్స్

తీసుకురావాలన్న ట్రాయ్

2 లో



వీసా ఫ్రీ

భారత్ పాస్‌పోర్టును దుర్వినియోగం చేయొద్దు..

భారత హై కమిషన్ అడ్వయిజరీ..!

ఈ డిసెంబర్ నాటికి బంగ్లాదేశ్‌కు..

జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం :

షేక్ హసీనా



2 లో

యూపీఐ ఛార్జీలపై ఎన్‌పీసీఐ కీలక ప్రకటన..

చిన్న వ్యాపారులపై భారం లేనట్లే!



అమెరికాకు ఇరాన్ కీలక ఆఫర్..

దిగొచ్చిన చమురు ధరలు


- హర్మూజ్ జలసంధి తెరవడానికి సిద్ధమన్న ఇరాన్
- అమెరికా సైనిక ఒత్తిడి తగ్గించాలని షరతు
- పోర్టుల దిగ్బంధనం ఎత్తివేయాలని డిమాండ్
- మధ్యవర్తుల ద్వారా అమెరికాకు ప్రతిపాదన



పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ ఇరాన్ కీలక ప్రతిపాదన చేసింది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, దిగ్బంధనాన్ని ఎత్తివేస్తే ఏడు రోజుల్లో హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధమని తెలిపింది. ఈ విషయాన్ని ఓ సీనియర్ ఇరాన్ అధికారి వెల్లడించినట్లు రాయిటర్స్ తెలిపింది. మధ్యవర్తుల ద్వారా ఈ ప్రతిపాదనను అమెరికాకు చేరవేసినట్లు సమాచారం.

...మిగతా 2 లో...


రైతులకు జూరాల నీళ్లొదిలితే తాగునీరెట్ల.. మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు



'జూరాల ప్రాజెక్టు నుంచి ఆయకట్టుకు సాగునీరు విడుదల చేస్తే భవిష్యత్తులో తాగునీటికి ఇబ్బందులు రావా? జూరాల ఆయకట్టులో నీటి ఎద్దడి సమస్య ఉన్నది. ఎల్ నినో ప్రభావం ఉన్నది. ఆరుతడి పంటలు వేసుకోవాలని రైతులకు మొదటి నుంచీ పదేపదే చెప్పాం' అని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. హైదరాబాద్ సీఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డితో కకూడా లేదని, 3 టీఎంసీల వరకు పూడిక ఉండి, మరో 2 టీఎంసీలను తాగునీటి అవసరాల కోసం నిల్వ చేస్తున్నట్టు తెలిపారు. ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని పొదుపుగా వాడుకుం టున్నామని, ఎల్ నినో కరువు నేపథ్యంలో అదనంగా రూ.20 వేల కోట్లు ఇవ్వాలని కేంద్రాన్ని ఇప్పటికే కోరామని వివరించారు.

జూరాలకు నీళ్లివ్వండి...

కర్ణాటక సీఎంకు రేవంత్ ఫోన్



జూరాలకు 5 టీఎంసీల నీరు ఇవ్వాలని కోరిన రేవంత్

నీటి విడుదలకు శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం

బెంగళూరులో శివకుమార్‌తో మంత్రులు, ఎమ్మెల్యేల భేటీ

విడతల వారీగా నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి

జూరాల నీటి కోసం రైతుల ఆందోళన

ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి సమస్యపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. జూరాల ప్రాజెక్టుకు ఐదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌ను కోరారు. మంగళవారం ఫోన్‌లో మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను ఆయనకు వివరించారు. జూరాల నుంచి సాగునీరు అందక ఇప్పటికే సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని తెలిపారు. రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఐదు టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.



తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన..

పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక

-బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం

-తెలంగాణలో రెండ్రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు

-ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

-తీవ్ర వాయుగుండంగా మారనున్నట్లు అంచనా

...మిగతా 2 లో...

రాజ్యసభ సీట్లకు ఎన్నిక..

12 స్థానాలకు నోటిఫికేషన్.. అక్టోబర్ 16న ఎన్నిక



కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఉన్నారు. ప్రస్తుతం ఉన్న అంచనా ప్రకారం..

రాజ్యసభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశంలోని 12 రాజ్యసభ స్థానాలకు సెప్టెంబర్ 22, మంగళవారం నోటిఫికేషన్ విడుదలైంది. వీటిలో యూపీలో 10 స్థానాలకు, ఉత్తరాఖండ్‌లో ఒక స్థానానికి ఎన్నిక జరగనుండగా, పశ్చిమ బెంగాల్‌లో ఒక స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. అక్టోబర్ 16న ఎన్నిక జరగనుంది. అదే రోజు ఫలితాలు విడుదలవుతాయి. కొందరు రాజ్యసభ సభ్యుల కాల పరిమితి నవంబర్ 25న ముగియనుంది.ఈ స్థానాల భర్తీ కోసం తాజా ఎన్నికలు జరుగుతాయి. ఇందులో యూపీలో ఉన్న 10 స్థానాల్లో 8 స్థానాలు బీజేపీవి, ఒకటి ఎస్పీది, ఇంకోటి బీఎస్పీది. కాల పరిమితి ముగియనున్న రాజ్యసభ సభ్యుల్లో

పిఠాపురంలో రూ.1,500 కోట్ల అభివృద్ధి పండుగ

నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామన్న పవన్



2 లో

- కొత్తగా నిర్మించిన రథశాల, యాగశాల,
- నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

TGTEL/26/A5513 వార్తదీపిక

యూపీఐ ఛార్జీలపై ఎన్‌పీసీఐ కీలక ప్రకటన.. చిన్న వ్యాపారులపై భారం లేనట్లే!

-యూపీఐ ఎండీఆర్‌పై జీఎస్టీ భారం అంటూ వస్తున్న వార్తలు అవాస్తవం

-రూ.2,000 లోపు లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు, జీఎస్టీ ఉండదని స్పష్టీకరణ

-నెలకి లక్ష లోపు యూపీఐ వసూళ్లున్న వ్యాపారులపై ప్రభావం శూన్యమని వెల్లడి

-వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలు యథాతథంగా పూర్తిగా ఉచితమని స్పష్టత

-చెల్లించిన జీఎస్టీని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కింద సర్దుబాటు చేసుకోవచ్చన్న ఎన్‌పీసీఐ

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా చేసే చెల్లింపుల్లో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) పై జీఎస్టీ విధిస్తారని, దీనివల్ల డిజిటల్ చెల్లింపులు ఖరీదుగా మారతాయని, ముఖ్యంగా చిన్న వ్యాపారులపై భారం పడుతుందని కొన్ని మీడియా మాధ్యమాలలో వస్తున్న వార్తలను 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (ఎన్‌పీసీఐ) ఖండించింది. ఈ ఆందోళనలు పూర్తిగా అవాస్తవమని, అపోహలు మాత్రమేనని ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.ఎన్‌పీసీఐ వివరణ ప్రకారం, ఎండీఆర్ అనేది కేవలం రూ.2,000 కంటే ఎక్కువ విలువైన 'పర్సన్-టు-మర్చంట్' (పీ2ఎం) లావాదేవీలకు మాత్రమే వర్తిస్తుంది. రూ.2,000 వరకు జరిపే లావాదేవీలకు ఎలాంటి ఎండీఆర్ లేనందున, వాటిపై జీఎస్టీ ప్రభావం కూడా ఉండదని స్పష్టం చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం దేశంలో జరిగే మొత్తం యూపీఐ మర్చంట్ లావాదేవీల్లో 96% పైగా రూ.2,000 లోపువేనని, అందువల్ల అత్యధిక లావాదేవీలపై ఈ మార్పు ప్రభావం ఏమాత్రం ఉండదని పేర్కొంది.అంతేకాకుండా, నెలకు లక్ష రూపాయల వరకు యూపీఐ ద్వారా చెల్లింపులు స్వీకరించే చిన్న వ్యాపారులు ఎండీఆర్ చెల్లించాల్సిన అవసరం లేదని, కాబట్టి వారికి జీఎస్టీ సమస్యే ఉత్పన్నం కాదని తెలియజేసింది. ఒకవేళ రూ.2,000 పైబడి లావాదేవీలు జరిపి ఎండీఆర్ చెల్లించే వ్యాపారులు దానిపై జీఎస్టీ కట్టినా, ఆ మొత్తాన్ని వారు విక్రయించే వస్తువులపై చెల్లించాల్సిన జీఎస్టీ నుంచి మినహాయింపు (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్) పొందవచ్చని వివరించింది. ఫలితంగా, వ్యాపారులపై ఈ జీఎస్టీ భారం వాస్తవానికి ఉండదని ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది.వ్యక్తుల మధ్య జరిగే 'పర్సన్-టు-పర్సన్' (పీ2పీ) లావాదేవీలపై ఈ నిబంధనల ప్రభావం ఏమాత్రం ఉండదని కేంద్ర ఆర్థిక శాఖ ఇదివరకే స్పష్టం చేసింది. ఎంత మొత్తం బదిలీ చేసినా ఈ లావాదేవీలు ఎప్పటిలాగే పూర్తిగా ఉచితంగానే కొనసాగుతాయి. ఎండీఆర్ అనేది ప్రభుత్వం లేదా ఎన్‌పీసీఐ వసూలు చేసే పన్ను కాదని, యూపీఐ వ్యవస్థ నిర్వహణ, విస్తరణకు సహకరించేందుకు బ్యాంకులు, పేమెంట్ యాప్ ప్రొవైడర్ల వంటి భాగస్వాములకు పంచే రుసుము అని కూడా వివరించింది.కొత్త నిబంధనల ప్రకారం రూ.2,000 దాటిన పీ2ఎం లావాదేవీలపై 0.4% నామమాత్రపు ఎండీఆర్ వర్తిస్తుంది. రూ.75,000, ఆపైబడిన లావాదేవీలకు ఎండీఆర్ గరిష్ఠంగా రూ.300గా పరిమితం చేశారు. రైల్వే, టెలికాం, ఇంధనం, వ్యవసాయం వంటి అత్యవసర, తక్కువ మార్జిన్లు ఉండే రంగాల్లో రూ.2,000 దాటిన లావాదేవీలకు ఒక్కోదానికి కేవలం రూ.5 ఫ్లాట్ ఛార్జీ వర్తిస్తుందని ఎన్‌పీసీఐ తెలిపింది.

వీసా ఫ్రీ ట్రావెల్‌ను దుర్వినియోగం చేయొద్దు..

భారత హై కమిషన్ అడ్వయిజరీ..!

మలేసియా వచ్చే భారత ప్రయాణికులకు కౌలాలంపూర్ (ఖుఐబశ్రీఖుశ్రీఖుఎజూబతీ) లోని భారత హైకమిషన్ (ఎఐస్త్రవ్ర జశీఎఐఅంంఱశీఅ శీట ×అఎఱు) కీలక సూచన చేసింది. మలేసియా అందిస్తున్న 30 రోజుల వీసా ఫ్రీ ట్రావెల్‌ను దుర్వినియోగం చేయొద్దని సూచించింది. దాన్ని ఉపాధి అవకాశాల కోసం వినియోగించొద్దని పేర్కొన్నది. నకిలీ జాబ్ ఆఫర్లతో మలేసియాకు వస్తున్న భారతీయుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ మేరకు అడ్వైజరీ జారీచేసింది.ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొందరు ఏజెంట్లు నిరుద్యోగులకు వల వేస్తున్నారని, వారి చేతిలో చాలామంది మోసపోతున్నారని హైకమిషన్ తన అడ్వైజరీలో పేర్కొన్నది. పర్యాటక లేదా వీసా ఫ్రీ ట్రావెల్‌పై వచ్చి ఇక్కడ గడువుకు మించి ఉండిపోతున్నారని, దాంతో చట్టపరంగా చర్యలు ఎదుర్కొంటున్నారని తెలిపింది. భారత పాస్‌పోర్ట్ కలిగిన వారికి ఇస్తున్న 30 రోజుల వీసా రహిత ప్రవేశం (ఎఐయి టతీవవ్ తీఖిజవశ్రీ) కేవలం పర్యాటకం, సామాజిక సందర్శన కోసం ఉద్దేశించినది మాత్రమేనని భారత హైకమిషన్ తెలిపింది.దీన్ని ఉపాధి అవసరాల కోసం వినియోగించడం మలేసియా వలస నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నది. కాబట్టి వర్క్ పర్మిట్ లేకుండా మలేసియాకు రావొద్దని సూచించింది. అలాగే మలేసియా వచ్చే సాధారణ ప్రయాణికులు సైతం రిటర్న్ టికెట్, హోటల్ బుకింగ్ వంటి ట్రావెల్ ప్రణాళికతో రావడంవల్ల ఇమిగ్రేషన్ ఇబ్బందులు తలెత్తవని పేర్కొన్నది. పాస్‌పోర్ట్ వ్యాలిడిటీ కూడా కనీసం 6 నెలలు చెల్లుబాటులో ఉండేవిధంగా ఉండాలని సూచించింది. మలేసియా ఈ ఏడాది చివరివరకు భారత పౌరులకు వీసా ఫ్రీ ట్రావెల్ సదుపాయాన్ని అందిస్తోంది.

రాజ్యసభ సీట్లకు ఎన్నిక.. 12 స్థానాలకు నోటిఫికేషన్.. అక్టోబర్ 16న ఎన్నిక

అసెంబ్లీలో ఉన్న స్థానాలను బట్టి యూపీలోని 10 స్థానాల్లో 8 బీజేపీ గెలుచుకునే అవకాశం ఉంది. 2 సీట్లు సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోనుంది. సిట్టింగ్ రాజ్యసభ ఎంపీని కలిగి ఉన్న బీఎస్పీ ఒక్క సీటు కూడా గెలుచుకునే అవకాశం లేదు. ఎందుకంటే ఆ పార్టీకి యూపీ అసెంబ్లీలో సభ్యులు లేనందున ఆ పార్టీకి రాజ్యసభ సీటు దక్కే అవకాశం లేదు.బీఎస్పీకి ఇది క్లిష్టకాలంగా చెప్పుకోవాలి. ఎందుకంటే యూపీ అసెంబ్లీలోని ఉభయ సభల్లో ఒక్కరు కూడా లేరు. పార్లమెంట్ ఉభయ సభల్లో కూడా ఒక్క సభ్యుడూ లేడు. అంటే, రాష్ట్రంలో, కేంద్రంలోని చట్ట సభల్లో ఒక్క సభ్యుడు కూడా లేని స్థితికి బీఎస్పీ చేరుకుంది. 1989 తర్వాత బీఎస్పీకి ఈ పరిస్థితి ఇదే తొలిసారి. ఇక, ఉత్తరాఖండ్‌లో ఉన్న ఒక్క స్థానాన్ని బీజేపీ దక్కించుకోనుంది. ఆ పార్టీకి అసెంబ్లీలో భారీ మెజారిటీ ఉన్నందున ఆ రాజ్యసభ సీటు బీజేపీకే దక్కనుంది. పశ్చిమ బెంగాల్‌లో కూడా ఈ సీటును బీజేపీయే గెలుచుకోనుంది.

ఈ డిసెంబర్ నాటికి బంగ్లాదేశ్‌కు.. జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం :

షేక్ హసీనబంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కీలక ప్రకటన చేశారు. 2026 డిసెంబర్ నాటికి తాను తప్పకుండా స్వదేశానికి తిరిగి వెళ్తానని ఆమె స్పష్టంచేశారు. తాను ఎప్పుడు వెళతాననే దానికంటే ఏ విధంగా వెళతాననేదే అత్యంత ప్రధానమని ఆమె వ్యాఖ్యానించారు. ఒక ఆంగ్ల వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో హసీనా ఈ విషయాలను వెల్లడించారు. తన పునరాగమనం శాంతియుత మార్గంలో చట్టబద్ధంగానే ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు.2025 నవంబర్‌లో బంగ్లాదేశ్ ట్రిబ్యునల్ తనకు మరణశిక్ష విధించడాన్ని హసీనా తీవ్రంగా ఖండించారు. అది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, అన్యాయమైన తీర్పు అని ఆమె ఆరోపించారు. తన నిష్క్రమణ అనంతరం కొలువుదీరిన ప్రస్తుత ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధమైనదిగా, తనపై జరుగుతున్న విచారణను ఒక ప్రహసనంగా ఆమె అభివర్ణించారు. తన రాజకీయ పోరాటంలో భాగంగా జైలుకు వెళ్లేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా ఆమె తేల్చిచెప్పారు.ప్రస్తుతం రాజకీయ కార్యకలాపాలపై నిషేధం ఎదుర్కొంటున్న తన 'అవామీ లీగ్' పార్టీని పునర్నిర్మించడం, పార్టీ శ్రేణులతో సంబంధాలను తిరిగి బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తానని హసీనా వివరించారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద, తీవ్రవాద శక్తుల నుంచి ముప్పు పొంచి ఉందని, ఇది కేవలం ఆ దేశ అంతర్గత సమస్య మాత్రమే కాదని, ఒక తీవ్రమైన ప్రాంతీయ ముప్పు అని హెచ్చరించారు.అయితే తన పునరాగమన ప్రణాళికలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా ఖరారు కాలేదని ఆమె వెల్లడించారు. ఈ విషయంపై బంగ్లాదేశ్ లేదా భారత ప్రభుత్వాలతో తాను ఇప్పటివరకు ఎలాంటి అధికారిక లేదా అనధికారిక చర్చలు జరపలేదని హసీనా స్పష్టంచేశారు.

నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్..

నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..!

అదేవిధంగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 85.30 పాయింట్లు (0.36 శాతం) క్షీణించి 23,329.00 వద్ద ముగిసింది. నాలుగు రోజుల వరుస లాభాల తర్వాత ఇన్వెస్టర్లు హెవీవెయిట్ షేర్లలో లాభాలను స్వీకరించడం మార్కెట్లపై ప్రభావం చూపింది. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఐటీ ఇండెక్స్ అత్యధికంగా నష్టపోయింది. దీనితోపాటు నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ ఫార్మా సూచీలు కూడా నష్టాల్లో ముగిశాయి. మరోవైపు మీడియా, రియల్ ఎస్టేట్, మెటల్ రంగాల షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది.ఈ రంగాల సూచీలు లాభాల్లో కూడా బలహీనత కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.08 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.23 శాతం స్వల్పంగా నష్టపోయాయి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు కొన్ని రంగాల నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకుని ఇతర రంగాల్లోకి మళ్లిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు, అత్యాచారాలపై ప్రభుత్వం

కఠినంగా వ్యవహరిస్తుంది

తెలంగాణ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలు, సంక్షేమ పథకాల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, తమ ప్రభుత్వం దళితులు, ఆదివాసీలు, గిరిజనుల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. పేద ప్రజలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల పట్టాలు అందించిన ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే తమ ప్రజా పాలన కొనసాగుతోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో 31 శాతం దళితులకు, 17 శాతం ఎస్టీలకు మంజూరు చేసి సంక్షేమంలో పెద్దపీట వేశామని వెల్లడించారు.అట్టడుగు వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న పలు విప్లవాత్మక చర్యలను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఉదయం పూట పౌష్టికాహార బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని, అలాగే 3 కోట్ల 48 లక్షల మంది ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనాన్ని చేరవేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులు, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా స్పందిస్తుందని స్పష్టం చేశారు. బాధితులకు అందాల్సిన నష్టపరిహార నిధులను బడ్జెట్ అడ్డంకులు లేకుండా నేరుగా 'గ్రీన్ ఛానెల్' ద్వారా తక్షణమే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యా వికాసమే పేదరికాన్ని నిర్మూలిస్తుందని, అందుకే పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలని, రాజకీయాలకు అతీతంగా ఈ వర్గాల పురోగతికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన..

పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మంగళ, బుధవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తాయని పేర్కొంది.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు, మరో 20 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు.ప్రస్తుతం బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం రానున్న 12 గంటల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

పిఠాపురంలో రూ.1,500 కోట్ల అభివృద్ధి పండుగ:

నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామన్న పవన్

నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండో రోజు విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుతో పాటు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రూ.1,500 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి, సంక్షేమ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకుని, ఏకాదశి వ్రతాచరణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాభివృద్ధికి కేటాయించిన రూ.90 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం యు.కొత్తపల్లి మండలంలో రూ.9.59 కోట్లతో పునరుద్ధరించిన నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించి, 52 ఆవాసాలలోని సుమారు 97 వేల మంది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. కొండేవారంలో ఇంటింటి కుళాయి కనెక్షన్లను స్వయంగా పరిశీలించారు. ఆర్ఆర్ బీహెచ్ఆర్ మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్, స్వయం సహాయక సంఘాలకు రూ.120 కోట్ల రుణాల చెక్కులు, లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ ఇళ్ల పట్టాలు, మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు, పదో తరగతి ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. పిఠాపురం పట్టణంలో శాశ్వత డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం, రూ.225 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, రూ.34 కోట్లతో దేవాలయాల పునరుద్ధరణ, రూ.323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతులు పవన్ కల్యాణ్‌కు నాగలిని కానుకగా ఇచ్చి తమ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

గురుకుల విద్యార్థికి వైద్య విద్యలో సీటు

బషీరాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థికి ఎంబిబిఎస్ సీటు

మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో చదువుకొని కష్టపడి పాఠశాల నుండి మొట్టమొదటి ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థి విజయ్ అంకితను రామకృష్ణ సేవా సమితి బాలల మాసపత్రిక మొలక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

వికారాబాద్ జిల్లా తాండూర్ మండల్ గౌతాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ రాధికా దంపతుల కుమార్తె విజయ అంకిత, ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు తాండూర్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బషీరాబాద్ గురుకుల పాఠశాలలో చదువుకున్నది,పదవ తరగతిలో 9.2 జిపిఎస్ సాధించింది అనంతరం అదే గురుకులాల్లో ఇంటర్మీడియట్ బైపిసి చదివి 988 మార్కులు సాధించింది,ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదివిన విజయ అంకిత మెడికల్ కాలేజీలో 3730 స్టేట్ ర్యాంకు సాధించింది జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు పొందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న రామకృష్ణ సేవా సమితి బాలల మాసపత్రిక మొలక ప్రజాపతినిధులు గురుకుల పాఠశాలకు వెళ్లి విజయఅంకితను అభినందించి సన్మానించారు భవిష్యత్తులో మంచి వైద్యురాలుగా ఎదిగి ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు బాలకృష్ణ సోషల్ వర్కర్ ప్రోగ్రాం కన్వీనర్ కేపీఎం వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు అపారమైన ప్రతిభ దాగి ఉందన్నారు, వారికి ప్రోత్సహించి సరైన మార్గదర్శకం అందిస్తే ఉన్నత స్థాయికి ఎదగగలరని తెలియజేశారు,విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి సమాజానికి ఉపయోగపడే ఉత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘం . తండ్రిని కోల్పోయిన విజయ అంకిత కుటుంబ సభ్యులు ప్రోత్సహిస్తూ ఆమెకు అండగా నిలుచున్నారు ఈ కార్యక్రమంలో ప్రభూ శంకర్ మాజీ గురుకుల చైర్మన్,సురేష్,ప్రిన్సిపల్ శివ గీత ఉపాధ్యాయులు శ్రీ వాణి,స్వరూపారాణి, సృజనా దేవి,కళావతి, సరస్వతి,పింకీబాయి, స్వర్ణలత, సువర్ణ, జ్యోతి,వెంకటలక్ష్మి,అరుణ, తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రావణమాస ముగింపు

తాండూర్ భద్రేశ్వర దేవాలయంలో అక్కమాదేవి ఆలయంలో అక్కన్న బలగా మహిళా భక్తుల ఆధ్వర్యంలో శ్రావణమాస ముగింపు పూజాకార్యాలు,పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం మహాప్రసాదాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నగర వీరశైవ సమాజ అక్కన్న బలగ కమిటీ గౌరవ అధ్యక్షులు పటేల్ మల్లమ్మ గారు, అధ్యక్షులు జొల్లు రోహిణి గారు, కార్యదర్శి కోరువార్ అంజలి గారు, కోశాధికారి సులోచన గారు.కార్యవర్గ సభ్యులు కోకట్ నీతు, ఎడ్రామీ శ్రీదేవి, బాలి సావిత్రి,శెట్టి సింధు, అక్షర వారి ఆధ్వర్యంలో సమాజ బంధువుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలియజేశారు







కొత్త ఆధార్ ఫ్రీ

ఆధార్ నమోదు అప్డేట్ కోసం ఇబ్బందులు పడుతున్న తాండూర్ ప్రజలకు ఉరట లభించింది,పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లో మరో ఆధార్ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో ప్రస్తుతం రెండు కేంద్రాల్లో సేవలు కొనసాగుతున్నాయి దీంతో ఆధార్ సేవల కోసం వచ్చేవారికి గతంలో ఎదురైన రద్దీ నిరీక్షణ కొంతమేర తగ్గే అవకాశం ఉంది.5 నుండి 17 ఏళ్లవారికి ఉచితంగా మాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్ సేవలు ఈనెల 30 వరకు అందించనుంది. ఆ తరువాత మొదటిసారి ఉచితంగా రెండవసారి అయితే రూపాయలు 125/- రూపాయలు చార్జీలు చేస్తారు. మిగతా వారికి ఏదైనా అప్డేట్ చేసుకోవాలంటే మాత్రం రూపాయలు 75లు చార్జ్ చెల్లించాల్సి ఉంటుంది.

తాండూర్ నియోజకవర్గ ప్రజల కోసం ఆదర్ సేవలను మరింత సులభతరం చేసేందుకు చర్యలు చేపట్టారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లో రెండు ఆధార్ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చారు మూడు రోజులుగా రెండు కేంద్రలతో సేవలో అందిస్తున్నారు. ఈ సేవలో తాండూరు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయి.



'వందేమాతరం పాడకపోతే...'

సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు

అదే సమయంలో, జాతీయ గీతంగా వందేమాతరం హోదాను న్యాయస్థానాలు సమీక్షించలేవని కూడా స్పష్టం చేసింది.ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు టీఎం కృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ . అరేదా అంధర్మాసనం గుర్తు చేసింది. ప్రాథమిక హక్కులను ప్రాథమిక విధులు అధిగమించలేవని ఆ తీర్పు స్పష్టం చేసిందని పేర్కొంది. ప్రస్తుత పిటిషన్‌లో కేవలం క్రిమినల్ చర్యలకు సంబంధించిన అంశాన్ని మాత్రమే పరిశీలిస్తామని, గీతంలోని సాహిత్యంపై లేదా దాని అధికారిక హోదాపై ఎటువంటి తీర్పు ఇవ్వబోమని న్యాయస్థానం వెల్లడించింది.

TGTEL/26/A5513 వార్త దీపిక

సేవా స్ఫూర్తిని చాటిన జర్నలిస్టుల రక్తదాన శిబిరం

జన్మదినం సందర్భంగా తరలివచ్చిన జర్నలిస్టులు

అభినందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు

సంగారెడ్డి, సెప్టెంబర్ 22, వార్త బిపీక న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజ్ - ఐజేయూ జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రభుత్వ అతిథి గృహంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ పాండు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జెడ్పీ సీఈవో జానకి రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్ తదితరులు రక్తదాన శిబిరం నిర్వహణను అభినందించారు. ఈ సందర్భంగా బండారు యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సంఘం నిరంతరం పనిచేస్తోందన్నారు. గ్రామీణ జర్నలిస్టుల బస్‌పాస్‌లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైసల్ మార్గనిర్దేశంలో శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు ఫైసల్ మాట్లాడుతూ సంగారెడ్డితో పాటు పటాన్‌చెరు, జహీరాబాద్, సదాశివపేట, ఆందోల్, హత్నూర, నారాయణఖేడ్ ప్రాంతాల నుంచి జర్నలిస్టులు తరలివచ్చారని పేర్కొన్నారు. వార్తా సేకరణతో పాటు సామాజిక సేవలోనూ జర్నలిస్టులు ముందుండాలని అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ శ్రీహరి, బీజేపీ సీనియర్ నేత జగన్ యాదగిరిని శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనాథ్, మల్లేష్, కిషోర్, జాయింట్ సెక్రటరీ



శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉలువల రాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, చిన్న మధ్యతరహా పత్రికల సంఘం అధ్యక్షుడు సిద్దిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చవాన్, కోశాధికారి లక్ష్మణ్, సిరి దినపత్రిక సీఈవో శివశంకరరావు, రథసారథి దినపత్రిక సీఈవో సంతోష్ గౌడ్ పాల్గొన్నారు. సదాశివపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు హాజీ, పటాన్‌చెరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నరసింహ, ప్రధాన కార్యదర్శి యాదగిరి, పుల్కల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యుడు శివన్న జైన్, ఇర్షన్, జరా సంఘం మహేష్‌తో పాటు కొంపల్లి విద్యాసాగర్, మ్యాడమ్ రాధాకిషన్, పుల్లూరి ప్రకాష్, కుందారం రాజయ్య, మనోహర్, ఆమెటి మహేందర్, దాచేపల్లి రవీందర్, పుర్ర రాములు, జోగన్నగారి యాదగిరి, సాహితీ స్కూల్ రవికుమార్, శ్రీనివాస్, ప్రసాద్, కె.చంద్రశేఖర్, మాణిక్ ప్రభు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, సదాశివపేట జయ రాములు గుప్తా తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కూన వేణు యాదగిరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గణపతి నిమజ్జనానికి తరలింపు

ఘనంగా వినాయకుని శోభయాత్ర

సంగారెడ్డి సెప్టెంబర్ 22, మంజీరా న్యూస్ :



భక్తిశ్రద్ధలతో గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర పట్టణంలో రాజంపేట హనుమాన్ మందిరంలో గల వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉత్సవాలు ముగియడంతో మంగళవారం గణనాథుడి నిమజ్జనానికి భక్తులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై వినాయక విగ్రహాన్ని ఉంచి, డప్పుచప్పుళ్లు, భక్తుల జయజయధ్వానాల మధ్య నిమజ్జనానికి తరలించారు. యువత, చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొన్నారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన కార్యక్రమంలో కౌన్సిలర్ సుస్మిత ప్రశాంత్, శ్రీనివాస్, కసిని రాజు, అంజా గౌడ్, లక్ష్మయ్య, ప్రభాకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.



సందర్శించి నిమజ్జన భద్రతా ఏర్పాట్లపై కమలాపూర్ చెరువు పరిశీలన

శోభాయాత్ర మార్గాల్లో రోడ్ల పరిస్థితి, మరమ్మతులు చెపట్టాలి

లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, సెప్టెంబర్ 22, వార్త బిపీక న్యూస్ :

నారాయణ ఖేడ్, మానూర్, నాగల్గిద్ద మండలాలకు సంబంధించిన వినాయక నిమజ్జనాలు జరగనున్న కమలాపురం చెరువును జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సందర్శించి, అక్కడ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 9, 11 రోజులలో అధిక సంఖ్యలో వినాయక విగ్రహాలు నిమజ్జనం కానున్న నేపథ్యంలో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన లైటింగ్, క్రేన్లు, గజ ఈతగాళ్లను ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. గణేష్ శోభాయాత్రలు జరిగే మార్గాల్లో రోడ్ల పరిస్థితి, అవసరమైన మరమ్మతులు, చెరువు వద్ద బారికేడింగ్, భద్రతా లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, ఫైర్ తదితర శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంబడి డీఎస్పీ వెంకట్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఫైర్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





ఐబీ వినాయక మండపాన్ని సందర్శించిన జగ్గారెడ్డి

సంగారెడ్డి, సెప్టెంబర్ 22, వార్త బిపీక న్యూస్ :

పట్టణంలోని ఐబీ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై నిర్వాహకులు, స్థానిక నాయకులతో చర్చించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని జగ్గారెడ్డి సూచించారు.



గణనాథుని ఆశీస్సులు ప్రజలు సంతోషంగా ఉండాలి

పటాన్ చెరు, సెప్టెంబర్ 22, వార్త బిపీక న్యూస్ :

వినాయకుని సన్నిధిలో గడిపిన ప్రతి క్షణం ఒక ఆధ్యాత్మిక అనుభూతి, ప్రజల మధ్య గడిపిన ప్రతి క్షణం ఒక మధురమైన జ్ఞాపకం, బిరంగూడ డివిజన్, అమీన్‌పూర్ డివిజన్‌తో పాటు సుల్తాన్‌పూర్, కిష్టారెడ్డిపేట్, పుర్రై గూడెం, పటేల్‌గూడ గ్రామాల్లో వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన శ్రీ గణనాథుని మండపాలను అమీన్‌పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ గత వారం రోజులుగా మన ప్రాంతంలోని అనేక గణేష్ మండపాలను సందర్శిస్తూ, భక్తులతో, యువతతో, మహిళలతో, పెద్దలతో కలిసి ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని, ఆధ్యాత్మిక తృప్తిని కలిగించింది అన్నారు. వివిధ మండపాల వద్ద కళాబృందాలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కళా ప్రదర్శనలు వీక్షించి, ప్రతిభ కనబరిచిన వారికి నా చేతుల మీదుగా బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. గణనాథుని నవరాత్రులు ముగింపుకు చేరుకున్నా... ఆయన ఆశీస్సులు మాత్రం మన జీవితాల్లో ఎల్లప్పుడు ఉండాలన్నారు. ప్రతి ఇంట్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, మన ప్రాంతం అభివృద్ధి, ఐక్యత, సోదరభావంతో ముందుకు సాగాలని గణనాథుని పాదాల చెంత ప్రార్థించారు.





గ్రామాభివృద్ధికి అడ్డుకున్న ఉప సర్పంచ్, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

సంతకాలపై లంచాలు ఎందుకు సారు..?

బీజేపీ నాయకులు, సర్పంచ్ డిపిపోకు వినతి

సంగారెడ్డి, సెప్టెంబర్ 22, వార్త బిపీక న్యూస్ :

జిల్లాలోని కోహిర్ మండల పరిధిలోని పైడిగుమ్మల్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకుంటూ, తీవ్ర అక్రమాలకు పాల్పడుతున్న ఉప-సర్పంచ్ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులతో కలిసి గ్రామ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో జిల్లా పరిపాలన అధికారి విజయ లక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పలు విషయాలపై చర్చించారు. అభివృద్ధి పనులపై ఉప-సర్పంచ్ అభివృద్ధి పనుల బిల్లులపై సంతకాలు చేయడానికి లంచం/నగదు వాటా డిమాండ్ చేస్తున్నారని వివరించారు. సంతకాలు చేయకపోవడంతో గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ సప్లై, ట్రాక్టర్ రిపేర్ వంటి అత్యవసర పనులు నిలిచిపోయాయని తెలిపారు. పన్నుల నిధుల గోల్‌మాల్ ఇంటి పన్నులు, ఎలక్షన్ నామినేషన్ ఫీజులు రూ.2 లక్షలు వసూలు చేసి పంచాయతీ ఖాతాలో జమ చేయడం లేదన్నారు. సిబ్బంది చేసిన పనులకు దాదాపు 8 నెలలుగా జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్న ఉప-సర్పంచ్ కార్యదర్శిపై తక్షణమే విచారణ జరిపి, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేశపాండే, జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంషాబాద్ రాజు, వెంకట నర్సింహా రెడ్డి, కోహిర్ మండల అధ్యక్షులు వైద్యనాథ్ పైడిగుమ్మల్ సర్పంచ్ శ్రీకాంత్ వివిధ మండలాల అధ్యక్షులు బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





TGTEL/26/A5513 వార్త దీపిక

సారు పరిష్కారించండి

సంగారెడ్డి, సెప్టెంబర్ 22, వార్త దిపీక న్యూస్ :

ఉత్తరపల్లి గ్రామ సర్పంచ్ నికిత సంగమేశ్వర్ ఉత్తర పల్లి లో ఉన్న బోరు గ్రామపంచాయతీ ప్రజలు తరపున ఇవ్వడం జరిగింది. కేటాయించాలని గ్రామ ప్రజలు కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



అమ్మ ప్రేమకు పచ్చని ప్రతిరూపం

సంగారెడ్డి, సెప్టెంబర్ 22, వార్త దిపీక న్యూస్ న్యూస్ :

జిర్లపల్లి పాఠశాలలో ఘనంగా 'ఏక్ పేడ్ మా కే నామ్' పర్యావరణ పరిరక్షణ గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా 'ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని ఝరాసంగం మండల పరిధిలోని జిర్లపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు.
ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అమరేశ్వరి శివమణి, ఝరాసంగం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుమీత్ర, మండల విద్యాశాఖాధికారి కరుణాకరం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ అమరేశ్వరి శివమణి మాట్లాడుతూ మనకి జన్మనిచ్చిన తల్లిని ఏ విధంగా ప్రేమిస్తామో, ప్రకృతినీ అదే రీతిలో కాపాడుకోవాలి. 'ఏక్ పేడ్ మా కే నామ్' ద్వారా ప్రతి ఒక్కరూ తమ తల్లి జ్ఞాపకంగా లేదా గౌరవార్థం ఒక మొక్క నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. పాఠశాల ఆవరణలో నాటిన ప్రతీ మొక్క సంరక్షణ బాధ్యతను విద్యార్థులు, ఉపాధ్యాయులు తీసుకోవాలి. చిన్నతనం నుంచే పిల్లల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం ఎంతైనా అవసరం" అని పేర్కొన్నారు. పచ్చదనం పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

సంగారెడ్డి, సెప్టెంబర్ వార్త దిపీక న్యూస్ :

మండల పరిధిలోని వైకుంఠ పురంలో చైతన్య యువజన సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో గణేష్ ఉత్సవ కమిటీ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. భాగంగా యువవికాస్ సభ్యులు శ్రీ వైకుంఠపురము తరుపున 21 వేల రూపాయల కరెన్సీ మాల సమర్పించడం జరిగింది. భక్తులు పాల్గొని గణపయ్యను దర్శించుకున్నారు.





భక్తి సాగరంలో జీర్లపల్లి గ్రామం

జహీరాబాద్ సెప్టెంబర్: 22: వార్తా దీపిక న్యూస్ :

ఈరోజు ఝరాసంగం మండలం జీర్లపల్లి గ్రామంలో ఏకాదశి సందర్భంగా పెద్ద గొల్ల హనుమయ్య గృహంలో గురు పాదపూజ అంగరంగ వైభవంగా జరిగింది భజన కీర్తనలతో పాటలతో భక్తులు పరవశించే విధంగా జరిగింది వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వచ్చినారు



విద్యుత్ పొదుపుతో ఆర్థిక మదుపు

ములుగు, సెప్టెంబర్ 22, వార్త దిపీక న్యూస్ :

విద్యుత్ బిల్లు తగ్గుదల ,డబ్బు ఆదా అనవసర వినియోగం తగ్గితే పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుచిన్నచిన్న పొదుపు చర్యలతో నెలకు, సంవత్సరానికి గణనీయమైన ఆదా విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం వల్ల కేవలం విద్యుత్ బిల్లు మాత్రమే తగ్గదని, కుటుంబ ఆర్థిక స్థితి, విద్యుత్ వ్యవస్థ స్థిరత్వం, సహజ వనరుల పరిరక్షణ, పర్యావరణం వంటి అనేక అంశాల్లో మేలైన ప్రయోజనం కలుగుతుందని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి . భిక్షపతి తెలిపారు. ప్రతి ఇంటిలో అవసరం లేని విద్యుత్ వినియోగాన్ని కొంత మేర తగ్గించినా, లక్షలాది కుటుంబాలు అదే విధానాన్ని పాటిస్తే మొత్తం విద్యుత్ డిమాండ్‌పై గణనీయమైన ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల "విద్యుత్ పొదుపు అంటే కేవలం బిల్లు తగ్గించుకోవడం కాదని, భవిష్యత్ విద్యుత్ అవసరాలకు సిద్ధం కావడం" అని తెలిపారు. వినియోగదారుడికి నేరుగా ఆర్థిక ప్రయోజనం విద్యుత్‌ను పొదుపుగా వినియోగిస్తే వినియోగించే యూనిట్లు తగ్గడంతో విద్యుత్ బిల్లులో గణనీయమైన తగ్గుదల కనపడుతుందని చెప్పారు.ఉదాహరణకు ఒక కుటుంబం రోజుకు 2 యూనిట్ల విద్యుత్‌ను పొదుపు చేస్తే, నెలలో సుమారు 60 యూనిట్లు, సంవత్సరానికి సుమారు 730 యూనిట్లు ఆదా చేయవచ్చని వివరించారు. విద్యుత్ వినియోగం తగ్గితే విద్యుత్ బిల్లులో తగ్గుదల ఆదాయం మొత్తాన్ని ఒక కుటుంబం రోజుకు కొద్దిగా విద్యుత్ పొదుపు చేయడం చిన్న విషయంగా కనిపించవచ్చు. కానీ అదే అలవాటును లక్షలాది కుటుంబాలు పాటిస్తే మొత్తం విద్యుత్ డిమాండ్‌పై గణనీయమైన ప్రభావం ఉంటుంది. విద్యుత్ పొదుపు ద్వారా కుటుంబానికి ఆర్థిక ప్రయోజనం, విద్యుత్ వ్యవస్థకు సహకారం, భవిష్యత్ తరాలకు మేలు కలుగుతుంది" అని సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. విద్యుత్ పొదుపును ఒకరోజు కార్యక్రమంగా కాకుండా రోజువారీ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యుత్‌ను పొదుపుగా



వినియోగించడం ప్రతి వినియోగదారుడి బాధ్యత అని ఎస్ ఈ అన్నారు.


శ్రీ రామలింగాచౌడేశ్వరి ఆలయంలో శ్రావణమాసం ముగింపు వేడుకలు



భజన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి సెప్టెంబర్ 22, వార్త దిపీక న్యూస్ :

సదాశివపేట పట్టణంలోని హాట్కర్వేట్‌లో కొలువుదీరిన అతి పురాతనమైన శ్రీ రామలింగాచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాల ముగింపు వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వాతావరణంలో గడిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణం భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



మురుగు నీరు ఎక్కడ పోవాలి..?

కాలనీ వాసులకు తప్పని తిప్పలు


తాండూర్, సెప్టెంబర్ 22, వార్త దిపీక న్యూస్ :

తాండూరు పట్టణంలో 28వ వార్డు పరిధిలో గల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పి పి యూనిట్ , నర్సింగ్ కాలేజ్ పరిసరాల్లో నెలకొన్న దుస్థితిపై బిజెపి నాయకులు మండిపడ్డారు.
ఎక్కడి చెత్త అక్కడే ఎక్కడి మురుగునీరు అక్కడ నిలిచిపోయి డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది దీంతో నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగులు వారి సహాయకులు తీవ్ర ఇబ్బందికర వాతావరణంలో ఉండాల్సి వస్తుంది. చెత్తాచెదారం మురుగునీరు నుండి వస్తున్న దుర్వాసన దోమల బెడద పరిస్థితి దారుణంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాండూర్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు, 28వ కౌన్సిలర్ బిజెపి ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం, 23 వార్డు కౌన్సిలర్ అంతారం కిరణ్ కుమార్, బీజేపీ నాయకులు దోమ కృష్ణ, చిదిరి ప్రకాష్ వడ్డే సాయిలు, సతీష్ కుమార్ తదితరులు ఆసుపత్రి పరిసరాలను సందర్శించారు. అనంతరం ఇంచార్జీ సూపర్డెంట్ తో కలిసి వినతి పత్రాన్ని అందించారు రోగుల జబ్బులు నయం చేయడానికి ఆసుపత్రికి వస్తే ఇక్కడ మురుగు చెత్త వల్ల వారి వెంట వచ్చే వారికి కూడా రోగాలు వచ్చే పరిస్థితి నెలకొంది అని అగ్ర వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన మురుగునీరు డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి శాశ్వత పరిష్కారం చూపి పరిశుభ్రత పాటించాలని డిమాండ్ చేశారు తక్షణమే చర్యలు తీసుకోకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.



వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు గారు

వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా భరత్ నగర్ ఇంద్ర రెడ్డి గారు, సాయి నగర్ సురంపల్లి వెంకట్ గారు, నరసింహ రెడ్డి గారు, రాజేందర్ రెడ్డి గార్ల ఆహ్వానం మేరకు నిర్వహించిన నిమజ్జన కార్యక్రమాల్లో గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు గారు, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప గారు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు, ఉత్సవ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.



అమెరికాకు ఇరాన్ కీలక ఆఫర్..

దిగొచ్చిన చమురు ధరలు

అమెరికాతో చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నట్లు ఈ ప్రతిపాదనతో సంకేతాలు ఇచ్చింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా న్యూయార్క్‌లో మధ్యవర్తి దేశాలతో ఈ అంశంపై చర్చించాలని టెహ్రాన్ భావిస్తోంది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య భేటీ ఉండబోదని ఇరాన్ అధికారి తెలిపారు. అయితే అమెరికా నిబద్ధత చూపితే ఒప్పందం దిశగా వెళ్లే అవకాశం ఉందన్నారు.హర్మూజ్ జలసంధికి సంబంధించిన సైనిక చర్యలను అమెరికా నిలిపివేయాలని ఇరాన్ కోరుతోంది. అమెరికా సైనిక ఒత్తిడిని తగ్గించి, ఇరాన్ పోర్టులపై ఆంక్షలు ఎత్తివేస్తే జలసంధిని తిరిగి తెరిచి చర్చలను కొనసాగిస్తామని టెహ్రాన్ చెబుతోంది. పోర్టులపై ఆంక్షలు ఇరాన్ ముడిచమురు ఎగుమతులు, సముద్ర రవాణాపై ప్రభావం చూపుతున్నాయి. చర్చలను పునరుద్ధరించేందుకు ఇరాన్ గతంలో ఏడు షరతులను కూడా వెల్లడించింది.హర్మూజ్ జలసంధి త్వరలో తెరుచుకునే అవకాశం ఉందన్న వార్తలతో అంతర్జాతీయ చమురు ధరలు తగ్గాయి. బ్యారెల్ చమురు ధర 99 డాలర్ల దిగువకు పడిపోయింది. బ్రెంట్ క్రూడ్ ధర సెషన్ గరిష్ఠ స్థాయి నుంచి 3.5 శాతానికి పైగా తగ్గగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ 2.25 శాతం పడిపోయింది. హర్మూజ్ ద్వారా ముడిచమురు సరఫరాలో అంతరాయాలపై ఆందోళనలు తగ్గడంతో ధరలు దిగివచ్చాయి.

Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984